
మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# టోర్నమెంట్‌లు యూత్‌కు బూస్టప్..

**ఎంబిపిఎల్ టోర్నీ విజేతగా డిజె రాజు టీమ్.. లీగ్‌ట్రోఫీ, నగదు బహుమతులు అందజేసిన డికె అరుణమ్మ**



సమావేశంలో మాట్లాడుతున్న డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 29 ప్రభాతవార్త :** క్రీడా పోటీలు యువతలో మరింత ఉత్సాహాన్ని నింపుతాయన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డికె అరుణ అన్నారు. శుక్రవారం పార్లమెంట్ పరిధిలో దొడ్డలోనిపల్లిలోని ఎంఎఫ్‌సిఎ మైదానంలో మహబూబ్‌నగర్ బంజారా ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు పోటీలలో పాల్గొని విజేతలైన జట్టు సభ్యులకు లీగ్ ట్రోఫీతో పాటు నగదు బహుమతులు అందజేశారు. విజేతలైన జట్టు సభ్యులకు అభినందనలు తెలిపారు. వారం రోజులు సాగిన మహబూబ్‌నగర్ బంజారా ప్రీమియర్ లీగ్‌లో డిజె రాజు టీమ్ జట్టు విజేతగా నిలిచింది. 7/11 టీమ్‌పై 41 పరుగుల తేడాతో డిజె రాజు టీమ్ విజేతగా నిలవగా 7/11 టీమ్ రన్నరప్‌గా నిలిచింది. విజేతగా నిలిచిన డిజె టీమ్ జట్టుకు టోర్నీ కప్‌తో పాటు 50 వేల నగదు బహుమతి, రన్నరప్ టీమ్‌కు కప్‌తో పాటు 30 వేల నగదు బహుమతి ఆమె అందజేశారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఖేతో ఇండియా అనే పథకాన్ని కేంద్రం తీసుకొచ్చిందన్నారు. ప్రతి యువకుడు ఈసారి ఆలోచించి ఓటు వేయాలని కోరారు. దేశంకోసం మోడీ పాలమూరు కోసం అరుణమ్మ అనే నినాదంతో ప్రజల్లోకి తీసుకెళ్లి ఆశీర్వదించాలని కోరారు.

# బిజెపి నుంచి దేశాన్ని విముక్తి చేయాలి..

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- లౌకకత్వానికి అడ్డును తొలగిద్దాం
- దేశం కోసం సంఘటితమవుదాం
- మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి పిలుపు
- సిపిఐ పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎంపి అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 29 ప్రభాతవార్త :** బిజెపి నుంచి విముక్తి పొందిన దేశంగా భారతదేశాన్ని మార్చేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీకృష్ణ ఫంక్షన్ హాలులో జరిగిన సిపిఐ పార్లమెంట్ మండల కార్యదర్శుల ముఖ్య సమావేశంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి డా. చల్లా వంశీచంద్‌రెడ్డితో కలిసి పాల్గొని ప్రసంగించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల సహకారంతో కనిపించే శత్రువుతో పోరాడి ఘనమైన విజయాన్ని సొంతం చేసుకున్నాం కానీ, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కనిపించని శత్రువుతో యుద్ధం చేయబోతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ ఎంపి సీటు మనం గెలవాల్సిన ఆవశ్యత ఎంతైనా ఉందని, ఈ గెలుపుతోనే మన మహబూబ్‌నగర్ అభివృద్ధి ముడిపడి ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంఛార్జిగా వ్యవహరిస్తున్న ఈ నియోజకవర్గం రాష్ట్రంలోనే కాదు భారతదేశంలో కూడా అత్యంత కీలమైనదిగా ఆయన అభిప్రాయపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సిపిఐ కాంగ్రెస్ పార్టీ కలయికతో తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టినామని, అలాగే మళ్లీ ఇప్పుడు దేశంలో సైతం బిజెపి ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. బిజెపి విముక్తి దేశంగా మార్చాలంటే మనం కలిసి కట్టుగా పని చేయాలని ప్రజాసంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కారానికి అనుక్షణం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. మనందరి సమిష్టికృషితో స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజాశ్రేయస్సు కోసం ప్రజా సమస్యలకై గొంతెత్తి మాట్లాడాల్సిన అవసరం ఉందని, ప్రజాస్వామ్య పరిరక్షణకు అన్ని వర్గాలు ఏకం కావాలని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు ఎంపి అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ మీ ద్వారా ఏ సమస్య మా దృష్టికి వచ్చినా ఆ సమస్య పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో లౌకికత్వానికి ప్రమాదం ఏర్పడిందని, నియంత పాలనను అడ్డుకొనకపోతే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవని కాంగ్రెస్ మహబూబ్‌నగర్ ఎంపి అభ్యర్థి సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో పేదలు పేదలుగానే మిగిలిపోయారని, ధనవంతులు ధనవంతులుగా ఎదిగారని, అందుకే సమ సమాజ స్థాపన కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. మనందరి ముందున్న ఏకైక లక్ష్యం, దేశ సమగ్రతను కాపాడాల్సిన గురుతరమైన బాధ్యత మనందరిపై ఉందనే విషయాన్ని మరువకుండా అకుంఠిత దీక్షతో ఎన్నికల సంగ్రామంలో పోరాడుదామన్నారు. కమ్యూనిస్టులు గ్రామస్థాయి నుంచి సమస్యలు తెలిసినవారని, అందుకే ప్రజా సమస్యల విషయంలో సమగ్రమైన మేనిఫెస్టో తయారు చేసి ఇంటింటికి తెలియపరచాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దుర్మార్గమైన పరిపాలన సాగిస్తుందని, పేద ప్రజలను వంచించే విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయనే విషయాన్ని మనమంతా ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల్‌నరసింహ మాట్లాడుతూ మరోసారి మోడీ ప్రధాని అయితే భారతదేశ రాజ్యాంగాన్ని మారుస్తారని, ఈ విషయంలో ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలన్నారు. ప్రపంచ దేశాల్లోనే భారత రాజ్యాంగం అత్యుత్తమమైనదని ఆ రాజ్యాంగాన్ని మార్చడానికి 400 సీట్లు ఇవ్వాలంటూ మోడీ ఇటీవల ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. మోడీ తన మిత్రులైన కొందరికి మాత్రమే లబ్ది చేకూరే విధంగా విధానాలను మారుస్తూ పరిపాలన సాగిస్తున్నారని, అమిత్ షా కొడుకైన జైషాకు గడిచిన పదేళ్లలో 80 వేల కోట్లు ఆస్తి ఎలా సమకూరిందని ఆయన ప్రశ్నించారు. ఇదంతా మోడీ మైండ్ గేమ్ ఆడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. అధికారం కోసం పార్టీలు మారే నేతలకు భిన్నంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి ఉన్నారని, ఆయన వ్యక్తిత్వాన్ని గౌరవించి మనమంతా ఆయనకు అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బ్రృంగి బాలకిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న, వనపర్తి జిల్లా కార్యదర్శి విజయరాములు, ఏఐటియుసి నాయకులు సురేష్, సిపిఐ రాష్ట్ర నాయకులు పరమేశ్వర్‌గౌడ్, అల్వాల్‌రెడ్డి, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నీటిని వృథా చేయడం మానుకోండి..!

**వేసవికాలం దృష్టిలో ఉంచుకొని తాగునీటిని శ్రద్ధగా వాడుకోవాలి**

**గత ఏడాది కన్నా ఏడాదిలో ఎండలు తీవ్రత ఎక్కువైంది**

**రైతులు బోర్లను లీజ్ కి ఇవ్వండి**

**రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లాల చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మార్చ్ 29, ప్రభాతవార్త :** గత బిఆర్ఎస్ పాలకుల వల్లే లోటు బడ్జెట్, అవినీతి అక్రమాలు, కరువు కటక్షాలు దాపరిచాయని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...గత ఏడాది కన్నా ఈ ఏడాదిలో 42 డిగ్రీల వరకు ఎండ తీవ్రత ఎక్కువైందని, ప్రతి ఒక్కరూ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో చాలా మటుకు తాగునీటి అవసరాలకు సరిపడంతా త్రాగునీరు లేక కొంత ఇబ్బంది పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గంలో ప్రజలు అందరి బాధ్యతగా స్వీకరించి తాగునీటి అవసరాల కోసం తప్ప ఇతరత్రా అవసరాల కోసం నీటిని వాడొద్దని, మరి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో తాగునీటిని ఎక్కువ మటుకు వృధా చేస్తున్నారని, అలా చేయడంవల్ల తాగునీరు అవసరం ఉన్న వాళ్లకు ఇబ్బందులు తలెత్తుతా అన్నారు. నియోజకవర్గంలోని 2 మున్సిపాలిటీలు 7 మండలాలకు సంబంధించిన ప్రతిరోజు వినియోగించే నీటి సరఫరాకు సంబంధించిన వివరాలను పూర్తిగా అధ్యయనం చేయడంతో అధికారులు రెడ్ క్యాటగిరిగా, ఎల్లో కేటగిరిగా, ఆరంజ్ క్యాటగిరిగా విభజించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 219 హ్యాబిటేషన్ ద్వారా రెండు 25వేల 40కిలో లీటర్లను సరఫరా చేయాల్సి ఉండగా, 19439కిలోమీటర్లను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. పెబ్బైరు మండలంలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయని, తాగునీటిని పొదుపుగా వాడుకుంటే వేసవికాలం మొత్తం ఇబ్బందులకు అంతగా తావుండదన్నారు. అవసరానికి మించి ఇతర వాటికి తాగునీటిని ఉపయోగిస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, ఓబిసి జిల్లా ఛైర్మన్ కోట్ల రవి, రాష్ట్ర మైనార్టీ నాయకులు కమ్మర్ మియా, కాంగ్రెస్ నాయకులు నందిమల్ల యాదయ్య, టౌన్ మాజీ అధ్యక్షుడు కిరణ్ కుమార్, చంద్రమౌళి, ఎండి బాబా, రాగి వేణు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు వెంటనే చెల్లించాలి..

**ఆసుపత్రి ఎదుట కార్మికుల ఆందోళన**



జీతాలు రాకపోవడంతో లింగాల ఆసుపత్రి ముందు ఆందోళన చేపడుతున్న ఆసుపత్రి కార్మికులు

**లింగాల, మార్చి 29 ప్రభాతవార్త :** ఆసుపత్రిలో పని చేస్తున్న కార్మికులకు ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదని ఆసుపత్రి ముందు తెలంగాణ మెడకల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బ్రాంచ్ అధ్యక్షులు ఈశ్వరయ్య మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ, సూపర్‌వైజర్ కార్మికులకు ఆరు నెలల నుంచి జీతాలు ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచారని పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పని చేస్తున్న సూపర్‌వైజర్లకు, కార్మికులకు సంబంధిత ఏజెన్సీ కాంట్రాక్టర్ సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే ప్రభుత్వం నుంచి బడ్జెట్ రాలేదని అందుకే 8 నెలల నుంచి జీతాలు చెల్లించలేదని చేతులెత్తేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే మాకు పూటగడవని పరిస్థితి నెలకొంది అన్నారు. ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. లేనిచో ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు పూనుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు భీమయ్య, జలీల్, నిర్మల, చంద్రకళ, అరుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే మా మేనిఫెస్టో..

# వారే రూపకర్తలు..!

**సలహాలు, సూచనల మేరకు ప్రతి ఇంటికి క్యూఆర్ కోడ్**

**మహబూబ్‌నగర్ పార్లమెంట్ రూపురేఖలు మార్చాలన్నదే నా లక్ష్యం**

**మీడియా సమావేశంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు,**

**మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి వంశీచర్‌రెడ్డి**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చల్లా వంశీచంద్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 29 ప్రభాతవార్త :** తెలంగాణలో ఆరు గ్యారంటీల అమలే ప్రధాన ధ్యేయంగా పని చేస్తున్నామని, చెప్పి నట్లుగానే కాంగ్రెస్ పార్టీ కర్ణాటక మేనిఫెస్టోలో పేర్కొన్న5 గ్యారంటీల ను అక్కడ పూర్తిస్థాయిలో అమలు పరుస్తున్నామని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు, మహబూబ్‌నగర్ కాం గ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచం ద్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లా డారు. తెలంగాణలో కూడా మేనిఫెస్టోలో పేర్కొన్న 6గ్యారంటీలను ఒక్కోటిగా అమలు పరుస్తున్నా మన్నారు. తుక్కుగూడ వేదికగా భారత కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయబోతుందని వెల్లడించారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ మ్యానిఫెస్టోను కూడా ప్రజల సూచనలు, సలహాలు ప్రధాన ఎజెండాగా పొందుపరుస్తామని అందులో భాగంగానే మహబూబ్‌నగర్ న్యాయ యాత్ర చేపట్టానన్నారు. మా కార్యకర్తలు ప్రతి ఇంటికి కరపత్రం చేరవేస్తారు. అందులో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే వచ్చిన డాక్యుమెంట్‌లో మీ సూచనలు, సలహాలను వ్రాయవచ్చు లేదా వాయిస్ రికార్డింగ్ ఆప్షన్‌లో మీ సూచనలు రికార్డు చేయవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజల నుంచి సూచనలు ప్రజలకు ఉన్నటువంటి సమస్యలు వారు మా నుంచి ఆశిస్తున్న ఫలితాలు రావాలంటే దానికి మేము ప్రజల వద్దకు పోవాలి ప్రజల దగ్గర వాళ్ల సూచనలు, సలహాలు తీసుకొని వాళ్ల సమస్యలను మేము వాళ్లద్వారా తెలుసుకుని పునాదులు వేయనున్నట్లు పేర్కొన్నారు. రేపు తనను ఎంపిగా గెలిపిస్తే ప్రజలు నా నుంచి ఏం ఆశిస్తున్నారో నేను ఏం చేయాలని, కోరుకుంటున్నారో తెలియపరచాలన్నారు. నేడు 11 గం.లకు వాట్సాప్ మెసేజ్ క్యూఆర్ కోడ్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఓట్లు సాధించడమే ముఖ్యం కాదు, ఈ ప్రాంత అభివృద్ధి తమకు ముఖ్యం కాబట్టి అందరికి కూడా ఈ విషయాన్ని ఏ విధంగా మీరు సలహాలు ఇవ్వాలన్నారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ పరిధిలో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఈ యజ్ఞం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గం రూపురేఖలు మార్చాలనేదే తన లక్ష్యం అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అండతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని, తనకు కాంట్రాక్టులు ప్రసాద్ యూనిట్లు మద్యము మైనింగ్ వ్యాపారాలు లేవని కేవలం రాజకీయం, ప్రజాసేవే తన జీవితం అన్నారు. సమావేశంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, పిసిసి కార్యదర్శి వినోద్‌కుమార్, ఎన్‌పి వెంకటేష్, అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, మల్లు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడుల్లో మద్యం పట్టివేత



అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తులను పట్టుకున్న పోలీసులు

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 29 ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో మొగల్‌మడ్కకు చెందిన వ్యక్తి కావలి పోషప్ప అక్రమంగా బైక్‌పై మద్యం తరలిస్తుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి రూ. 23,430 విలువ గల లిక్కర్లు పట్టుకుని పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. అలాగే భీమయ్య అనే వ్యక్తి ఇటేలాపూర్ గ్రామానికి అక్రమంగా రూ. 10,300ల విలువ గల మద్యం తరలిస్తుండగా పట్టుకుని పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ సందర్భంగా దామరగిద్ద ఎస్సై వసంత మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమంగా మద్యం తరలిస్తున్న పోషప్ప, భీమయ్యలపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు అక్రమంగా మద్యం తరలించిన, బెల్టు షాపులలో నిల్వ ఉంచిన వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గిరిజన తండాల్లో చిరుత కలకలం..!

- మూగ జీవాలను హతమారుస్తున్న వైనం
- రాత్రివేళ రోడ్డు దాటుతూ కనిపించిన చిరుత
- తరచూ కనిపిస్తున్న చిరుత అడుగులు
- భయాందోళనలో గిరిజన తండాల ప్రజలు



పంట పొలాల్లో చిరుతల పాదముద్రలు






చిరుత సంచరించిన పంట పొలాలను చూయిస్తున్న గిరిజనులు

**బిజినేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :** దట్టమైన అటవి ప్రాంతాల్లో ఉండాల్సిన చిరుత పులులు గిరిజన తండాల సమీపంలోని వ్యవసాయ పొలాల్లో సంచరిస్తున్నాయి. కంటికి కనిపించిన మూగజీవాలపై పంజా విసురుతున్నాయి. మీట్యతండా గ్రామ పంచాయతీ పరిధిలోని భీముని తండా పరిధిలో చిరుత పులులు సంచరిస్తున్నాయని గిరిజనులు భయాందోళన చెందుతున్నారు. లట్టుపల్లికి చెందిన యువకుడు గురువారం రాత్రి భీముని తండా సమీపంలో గ్రామానికి తిరిగి వస్తుండగా రోడ్డు దాటుతూ చిరుతపులి కనిపించిందని తండావాసులకు సమాచారాన్ని అందించారు. అటవీ ప్రాంతం సమీపంలోని లక్ష్మణ్‌నాయక్, తారునాయక్ రెండు నెలల క్రితమే అటవీ ప్రాంతంలో రాత్రివేళ చిరుతల గాండ్రింపులు విన్నట్లు తండావాసులతో చెప్పిన పట్టించుకోలేదని, వేసవి కావడంతో తాగునీటి కోసం తండా సమీపంలోకి వస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సైతం మేకలు, గొర్రెలను మేపేందుకు మర్రిగట్టు ప్రాంతానికి వెళ్లిన తరుణంలో మందల్లో మేకలు, గొర్రెలు మాయమయ్యేవని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పొలాల వద్ద కట్టేసి ఉంచిన ఆవు దూడలు సైతం పలుమార్లు మాయమయ్యాయని చిరుతపులులే వీటిని తిని ఉంటాయని చెప్పారు. సమీప అటవీ ప్రాంతంలో సైతం అక్కడక్కడ జింకలను, అడవి పందులను చిరుతలు వేటాడిన ఆనవాళ్లు కనిపించాయని గిరిజనులు తెలిపారు. గిరిజనులు పులి సంచరించినట్లుగా అనుమానం వ్యక్తం చేసిన ప్రాంతంలో చిరుతపులుల అడుగు జాడలు ఉండడంతో అనుమానం నిజమైందని మాజీ ఉపసర్పంచ్ మాన్యనాయక్ తెలిపారు. చిరుతలు సైతం రెండు నుండి మూడు వరకు ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఫారెస్టు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి చిరుతపులుల నుండి తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని గిరిజనులు వాపోతున్నారు. రాత్రివేళ పంట పొలాల వద్దకు వెళ్లి బోర్ల వద్ద సాగునీరు అందించాలన్న భయాందోళనతో పంట పొలాలకు వెళ్లడం పూర్తిగా మానేసినట్లు చెప్పారు. కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న చిరుత ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తుందో ఏమోనని గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. అటవీశాఖ అధికారులు ప్రత్యేక బోన్లను ఏర్పాటు చేసి చిరుతలను బంధించి తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని తండావాసులు కోరుతున్నారు.


### చిరుతల నుండి కాపాడాలి..



రెండు నెలలుగా వ్యవసాయ పంట పొలాల వద్ద ఉన్న మాకు చిరుతల గాండ్రింపులతో కంటిమీద కునుకు ఉండడం లేదు. ఫారెస్టు అధికారులు వెంటనే చిరుతలను పట్టుకోవాలి. పంట పొలాలకు వెళ్లాలంటేనే భయమేస్తుంది.

ఎం. తారునాయక్, భీమునితండా


### జీవాలను చంపుకు తింటున్నాయి..



అటవి ప్రాంతానికి వెళ్లే మేకలు, గొర్రెలపై చిరుతలు దాడిచేసి తింటున్నాయి. ఇటీవలే కొందరి ఆవు దూడలు కూడా కనిపించకుండా పోవడం చిరుతలపనే. తండాలో చిన్నపిల్లలు, వృద్ధులు భయాందోళన చెందుతున్నారు.

ఎం. లక్ష్మణ్ నాయక్, భీముని తండా

### ప్రాణాలకు రక్షణ కల్పించాలి..



ఫారెస్టు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి చిరుత పులులను బంధించాలి. ఇప్పటికే రెండుసార్లు ప్రత్యక్షంగా పులులు కంటబడ్డాయి. పంట పొలాల వెంట చిరుతల పాదముద్రలు కూడా కనిపిస్తున్నాయి. గిరిజనుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి.

మాన్యా నాయక్, ఉపసర్పంచ్ భీముని తండా

## కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మార్చి 28 ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ బిఎల్ఎ లకు ఒక్కరోజు శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడమైంది. ఈ శిక్షణ కార్యక్రమ నిర్వహకులుగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి ఎఐసిసి జనరల్ సెక్రెటరీ దీప్ దాస్ మున్షి, ఎఐసిసి జాతీయ సమన్వయకర్త కొప్పుల రాజు, టిపిసిసి చైర్మన్ పవన్ మల్లాడి హాజరవుతున్నారు. శనివారం రోజున శిక్షణ కార్యక్రమం స్థలం వెలమ ఫంక్షన్ హాల్ నాగర్‌కర్నూల్ సమయం మధ్యాహ్నం 1 గంటకు శిక్షణ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి డా.మల్లురవి, ఎంఎల్‌సి కూచుకుల్ల దామోదర్‌రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేశ్‌రెడ్డి పాల్గొంటారు. అతి ముఖ్యమైన బిఎల్ఎల శిక్షణ కార్యక్రమానికి వనపర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలలోని అన్ని గ్రామాల నుంచి ప్రతి ఒక్క బిఎల్ఎ హాజరవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## రక్తదాన శిబిరం ఏర్పాటు..



**వనపర్తి ప్రతినిధి, మార్చి 29, ప్రభాతవార్త :** వనపర్తి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస. రమేష్ గౌడ్ శ్రీదేవి కుమారుడు బి. ఆర్.యస్ యువజన నాయకుడు పి.శ్రీకర్ గౌడ్ జన్మదినం సందర్భంగా హనుమాన్ టేకిడి యందు రక్తదాన శిబిరం రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి చీర్లకృష్ణా సాగర్,ఎం.సి.మెంబర్ గొ నూర్ యాదగిరి ఆధ్వర్యములో ఏర్పా టు చేయబడింది.ఇట్టి రక్తదాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిరం జన్ రెడ్డి పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి శ్రీకర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పుట్టినరోజు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి యువతకు ఆదర్శంగా నిలిచిన శ్రీకర్ గౌడ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మెన్,వైస్ చైర్మన్ గట్టు యాదవ్,వాకిటి.శ్రీధర్,నందిమల్ల.అశోక్,బండారు.కృష్ణ,మాధవ్ రెడ్డి,జోహెబ్, తోట.శ్రీను,శ్రీకర్ గౌడ్ యువసేన పాల్గొన్నారు.

## ఇనుగూరి వెంకటేశ్వర్లు శెట్టిని పరామర్శించిన ఎమ్మెల్యే...

**గద్వాల ప్రతినిధి మార్చి 29 ప్రభాతవార్త :** గద్వాల పట్టణంలో దొంగతనం జరిగిన సంఘటన స్థలాన్ని,ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి పరిశీలన చేశారు.నిన్న గద్వాల పట్టణం లింగంబాగ్ కాలనీలో ఇనుగూరి వెంకటేశ్వర్లు శెట్టి ఇంట్లో 10 లక్షల నగదు,50 తులాల బంగారం చోరికి గురైనది.ఈ విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి సంఘటన పరిశీలించడం జరిగింది చోరికి గురైన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మీకు న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు.జిల్లా ఎస్పీతో మాట్లాడిన ఎమ్మెల్యే గద్వాల పట్టణంలో తరుచు దొంగతనాలు జరగడం ఎం బాగాలేదని దీనిపై పూర్తి విచారణ జరిపి దొంగలను పట్టుకోవాలని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.దీని పైసానుకూలంగా స్పందించిన ఎస్పీ త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యేకి తెలిపారు.ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గట్టు ఈశ్వరయ్య,నర్సింహులు,మన్నాపురం మైబూబ్ తదితరులు పాల్గొన్నారు.



## సంకిరెడ్డిపల్లి గ్రామంలో ఇంటి నిర్మాణానికి ఆర్థికసాయం

**కొత్తకోట మార్చి 29 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లి గ్రామంలో తెలుగు ఆంజనేయులు కూతురు తెలుగు కవిత ఇంటి నిర్మాణం కొరకు గ్రామ నాయకులు ఆపద్భాంధవుడు ఎం అమర్ రెడ్డి ఆర్థికసాయం చేశారు.అట్టి సాయంతో రేకులు పైపులు ఏర్పాటు చేసుకొని ఇల్లు నిర్మించుకున్నారు. శుక్రవారం అమర్ రెడ్డి సూచన మేరకు గృహ ప్రవేశానికి గ్రామ కాంగ్రెస్ నాయకులు ముస్తాఫా హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముస్తాఫా మాట్లాడుతూ మన గ్రామంలో అమర్ రెడ్డి ఉండడం మన అందరి అదృష్టంగా భావించాలని అన్నారు.పది రూపాయలు ఖర్చు పెట్టడానికి ఎంతో ఆలోచించే ఈ రోజుల్లో గ్రామస్తులకు సాయం చేసే మనసున్న మహారాజ్ ఉండడం గ్రామ ప్రజలందరి అదృష్టం అని అన్నారు.ఎవరికి ఏ ఆపద వచ్చిన నేను ఉన్న అని భరోసానిచ్చే నాయకుడు అమర్ రెడ్డి అని కొనియాడారు.




## యువ న్యాయవాది మునగాల కృష్ణకు ఘనసన్మానం

**కొత్తకోట మార్చి 29 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా బార్ అసోసియేషన్ లైబ్రేరియన్ సెక్రటరీగా 2వ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన యువ న్యాయవాది మునగాల కృష్ణకు మా మిత్ర బృందం శాలువా పులమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మిత్ర బృందం మాట్లాడుతూ యువ నాయకుడు న్యాయవాది వృత్తిలో కొనసాగుతూ యువకులకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.ప్రతి యువకునికి మునగాల కృష్ణ మార్గదర్శి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటిపల్లి బాలరాం,మండ్ల తిరుపతి,శ్రీనివాస్ నాయక్,త్యాగరాజు,గోపాల్ నాయక్,సింగంపేట వెంకటయ్య,లక్ష్మీకాంత్ రెడ్డి,మాండ్ల లక్ష్మినారాయణ,సుక్క మసన్న,ఎమ్.శివశంకర్,ఎమ్.గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల భద్రత కొరకు పోలీస్ కవాతు: ఎస్సై శ్రీనివాసులు

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 29 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి కేం ద్ర సాయుధ బలగాలచే నిర్వహించ డం జరిగిందని ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఉట్కూర్ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన చిన్నపొర్ల, పెద్దపొర్ల గ్రామాలలో శుక్రవారం సా యంత్రం కేంద్ర సాయుధ బలగాలచే (ఐటిబిపి) ఫ్లాగ్ మార్చ్ నిర్వహించా రు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ పార్లమెంట్, లోక్‌సభ ఎన్నికలలో సమస్యాత్మక గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి కేంద్ర బలగాలచే కవాతు నిర్వహించడం జరిగింది. ఎన్నికల సమయంలో లోకల్ పోలీసులతో పాటు కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు విధులు నిర్వర్తిస్తారని ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, నర్వ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## దేవరకద్రలో ఘనంగా వాసవిమాత పల్లకిసేవ..!

### - అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

**దేవరకద్ర, మార్చి 29 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మ వారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ఈ పూజలు నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ఆర్యవైశ్యసంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.



అలంకరణలో వాసవిమాత అమ్మవారు



వాసవిమాత అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

**ఘనంగా కుంకుమార్చన..**

దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు.మహామంగళహారతి,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## బండలయ్య ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**ఆత్మకూర్, మార్చ్ 29, ప్రభాతవార్త :** ఉమ్మడి ఆత్మకూరు మండలంలోని గోపాల్పేట గ్రామంలో జరిగిన బండలయ్య ఉత్సవాలలో శుక్రవారం రోజు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ప్రతి సంవత్సరం మార్చ్ మాసంలో కొనసాగనున్న బండలయ్య ఉత్స ఉత్సవాల నిర్వాహకుల బషీర్ నేతృత్వంలో కొనసాగనున్న బండలయ్య ఉత్సవాలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ కులమతాలకతీతంగా పండుగలు నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరూ తమ వందు సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.గోపన్న పేట గ్రామ శివారు లో గల దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడంతో ఎమ్మెల్యేకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.దైవచింతల ద్వారా ప్రపంచ శాంతి సాధించవచ్చని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.ఎమ్మెల్యే వెంబడి ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్ సీనియర్ నాయకులు రహమతుల్లా వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గంగాధర్ గౌడ్ ఖాన్ తులసి రాజు యాదవ్ నల్లగొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన పలు వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు.



గోపన్న పేట గ్రామంలో జరిగిన ఉత్సవ ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

## నేడు శాంతినగర్‌కు బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ రాక

**అలంపూర్ మార్చి 29 ప్రభాతవార్త :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శాంతినగర్ పట్టణంలోని భవానీ ఫంక్షన్ హాల్‌లో బిజెపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేస్తున్నట్లు ఈ పార్టీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం శాంతినగర్ లో ఏర్పాటు చేసిన ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు.కార్యకర్తలు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోతుగంటి భరత్ ప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించే దిశగా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.భరత్ ప్రసాద్ తో పాటు ఎంపీ రాములు,జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి బిజెపి పార్టీ ముఖ్య నేతలు పాల్గొననున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాజ గోపాల్,అలంపూర్ నియోజకవర్గ కన్వీనర్ తిరుమల్ రెడ్డి,బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ శర్మ,లీగల్ సెల్ కన్వీనర్ గువ్వల శ్రీనివాస్,ఆయా మండలాల అధ్యక్షులు సంజీవరెడ్డి,నరసింహ,మురళీ కృష్ణ,వేణుగోపాల్ రెడ్డి,వినిత్ కుమార్,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## వినియోగదారులకు ఉన్నతమైన సేవలు అందించాలని ఎమ్మెల్యే వెల్లడి

**ఆత్మకూర్, మార్చ్ 29, ప్రభాతవార్త :** ప్రస్తుత సమాజంలో ఆధునిక ప్రపంచాన్ని అరచేతిలో ఉంచుతున్న నేపథ్యంలో వినియోగదారులకు ఉన్నతమైన సేవలు అందించేందుకు ఎల్లవేళలా కృషి చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు.శుక్రవారం రోజు ఆత్మకూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఎయిర్టెల్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలో ఏ విషయం జరిగిన అరగ నిమిషంలో ప్రజలకు పోతున్న సందర్భాన్ని గుర్తించుకొని వినియోగదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఉన్నతమైన సేవలు అందించేందుకు పోటీ ప్రపంచంలోతో పరుగు పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత పారిశ్రామిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు గౌడ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి ఆయూబ్ ఖాన్ ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ సీనియర్ నాయకులు రహమతుల్లా నల్లగొండ శ్రీనివాసులు తులసిరాజు యాదవ్ వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో నూతన ఎయిర్టెల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మక్తల్ ఎమ్మెల్యే

## మైనార్టీ సోదరులకు డిసిపి జిల్లా కార్యదర్శి అయూబ్ ఖాన్ ఇఫ్తార్ విందు

**అమరచింత మార్చి29 ప్రభాతవార్త:** ముస్లిం మైనార్టీ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని జామియా మసీద్‌లో రంజాన్ ఉపవాస దీక్షపరులకు డిసిపి జిల్లా కార్యదర్శి,అయూబ్ ఖాన్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి,కేశం నాగరాజుగౌడ్ హాజరై జామియా మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజులపాటు కఠోర దీక్ష లు చేస్తున్న ముస్లిం సోదరులకు అల్లా ఎల్లవేలాల ఆశీస్సు లు ఉండాలని ఆయన కోరుకున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి మైనార్టీ అభివృద్ధి కోసం అండగా ఉంటుందని భవిష్యత్తులో మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఆయన ముస్లిం సో దరులకు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా కార్యదర్శి,అ యూబ్ ఖాన్,కాంగ్రెస్‌పార్టీ మాజీఅధ్యక్షులు ఏకే వెంకటేశ్వర్ రెడ్డి,పి.విష్ణు,దు బాయ్ మైను,హనుమంతు నాయక్,లక్ష్మీకాంతరెడ్డి,మాజీ ఎంపిటిసి,తిరుమలేష్,తౌఫిక్,నాగునాయక్,హరినాయక్,సీతనాయక్ పాల్గొన్నారు.



అమరచింత జామియా మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్

## మండల నూతన కమిటీ..

**కెటిదొడ్డి, మార్చి 29 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కెటిదొడ్డి మండల కేంద్రంలో శుక్రవారం బిజెపి రాష్ట్ర జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ భరత్‌సింహారెడ్డి ఆదేశాల మేరకు తాలూకా కన్వీనర్ బలిగెర శివారెడ్డి ఆధ్వర్యంలో కెటిదొడ్డి మండల బిజెపి పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన బిజెపి పార్టీ నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని నమో యాప్ డౌన్‌లోడ్ చేసుకుని నమో యాప్ ద్వారా మైక్రో డొనేషన్ ద్వారా ప్రతి ఒక్కరు ఆర్థిక సహాయాన్ని అందజేయాలని మైక్రో డినేషన్ తాలూకా కన్వీనర్ బలిగెర శివారెడ్డి అన్నారు. ఈ సమావేశానికి శుక్రవారం తాలూకా కన్వీనర్ బలిగెర శివారెడ్డి, మండల అధ్యక్షుడు హన్మిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నూత కమిటిని ఏర్పాటు చేశారు. మండల బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడు ఆర్కెరాముడు, ఉపాధ్యక్షులుగా ఎం. వీరేష్, కె. వంశీ, తిమ్మారెడ్డి, జనరల్ సెక్రెటరీలుగా విశ్వనాథ్‌గౌడ్, చిన్న భీమన్న, కృష్ణకాంత్, సెక్రెటరీలుగా కె.మల్లయ్య, మశప్ప, రంగనాయుడు, ట్రెజరర్‌గా రామ్‌ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కుండ శివ, జయన్న, లక్ష్మన్న, కె. వీరన్న, వాస్ భీమయ్య, బి. కృష్ణ, నాగేంద్రంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తాలూకా కన్వీనర్ బలిగెర శివారెడ్డి, మండల అధ్యక్షులు హన్మిరెడ్డి, వివిధ గ్రామాల నుండి వచ్చిన బిజెపి నాయకులు పాల్గొన్నారు.



కమిటిని ఎన్నుకున్న దృశ్యం

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం, ఐకమత్యం:ఎస్సై బి. నరేష్



**తెల్కపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :** క్రీడలతోనే మానసిక ఉల్లాసం, శారీరక ధారుఢ్యం, ఐకమత్యం సాధ్యమని స్థానిక ఎస్సై బి. నరేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెల్కపల్లి క్రికెట్ ప్రీమియం లీగ్ 2 క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీడలను ప్రోత్సహించాలని క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకో వాలని తద్వారా దేశభక్తి పెరుగుతుందని అన్నారు. క్రికెట్ ప్రీమియం లీగ్ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో క్రికెట్ లీగ్ 2 నిర్వాహకులు బి.లక్ష్మణ్, ఎండి హర్షద్, రాజు, ఏడు క్రికెట్ టీంల క్రీడాకారులు, బిజెపి నాయకులు పోల్దాస్ రాములు, బాబుసాగర్, మాజీ ఉపసర్పంచ్ నరహరి, బాలగౌడ్ పాల్గొన్నారు.



క్రికెట్ లీగ్‌ను ప్రారంభిస్తున్న ఎస్సై

## కానాయపల్లిలో ఘనంగా గుడ్ ఫ్రైడే..

**కొత్తకోట మార్చి 29 ప్రభాతవార్త :** క్రైస్తవులకు అతి పవిత్రమైన పండుగలలో గుడ్ ఫ్రైడే ఒకటి.శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు గుడ్ ఫ్రైడే దినాన్ని ఘనంగా ఆచరిస్తారు.కొత్తకోట పట్టణ కేంద్రంతో పాటు పలు గ్రామాలలో క్రైస్తవులు వారి చర్చిలో యేసుక్రీస్తును సిలువ వేసే దినంగా గుడ్ ఫ్రైడే ను జరుపుకున్నారు.కొత్తకోటలో ఎంబి సీయోను చర్చి,



కానాయపల్లి లో గుడ్ ఫ్రైడే సందేశం ఇస్తున్న పాస్టర్

హెబ్రోన్ చర్చిలో గుడ్ ఫ్రైడే ఘనంగా జరుపుకున్నారు. కానాయపల్లి గ్రామంలో బేతేస్ద ప్రార్థన మందిరంలో పాస్టర్ బెంజమిన్ ముఖ్యాతితులుగా పాల్గొని గుడ్ ఫ్రైడే సందేశాన్ని అందించారు.యేసుక్రీస్తు సర్వమనవాలి నిమిత్తం కల్వరి సిలువలో ప్రాణాలను పణంగా పెట్టాడని దాని ద్వారా సర్వమనవాలికి పాపవిముక్తి కలిగిందని వివరించారు.అలాగే కల్వరి సిలువలో యేసుక్రీస్తు పలికిన 7 మాటల గురించి సంఘ సభ్యులు దీవెనమ్మ,మనెమ్మ,కెజియ్య,నెల్సన్,మెర్సీ,ధనుష్,ఇమ్మనియేల్‌లు వాక్యానుసారంగా వివరించారు.అనంతరం సంఘ సభ్యులకు అల్పాహారం ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో సంఘ కాపరి కావేరి శాస్త్రి,పెద్ద కుర్మయ్య,ఇజ్రాయిల్,మహేందర్,నాగన్న, దాసు,రాజు,మన్యం,మిక్సన్,నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెదెబ్బకు ఉపాధి కూలీ మృతి..

### రూ.ఐదు లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

### జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు

**గోపాలపేట, మార్చ్ 29, ప్రభాత వార్త :** వీస్తున్న ఎండలకు వడదెబ్బతో ఓ ఉపాధి కూలీకి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వనపర్తి జిల్లా గోపాలపేట మండలం పోలికపాడు గ్రామానికి చెందిన బంగారమ్మ (45) మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో రోజు కూలిగా పనిచేస్తుంది.రోజులాగే బంగారమ్మ ఉపాధి కూలికి వెళ్ళింది.తీవ్రంగా ఎండల మండలం మండుతుండడంతో బంగారం అమ్మకు వడదెబ్బ వేసింది.దీంతో గ్రామంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకంది. వడదెబ్బ తీవ్రంగా ఉండడంతో వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ బంగారం అమ్మ మృతి చెందింది.ఈ విషయాన్ని తెలుసుకున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి కూలీలకు వెళ్లిన కూలీలకు ఎటువంటి వసతులు ఏర్పాటు చేయలేకపోయారు ఎంతో ఎండలమండపంతో బంగారమ్మకు తీవ్రంగా వడదెబ్బ తగిలి అనారోగ్యానికి గురైంది తన భర్త ఇద్దరు రోజువారి కూలీ పని చేస్తూ జీవనం కొనిసాగిస్తున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి వీరి కుటుంబానికి 5 లక్షల ఎక్స్ చేసి చెల్లించాలని డిమాండ్ చేశారు.



కుటుంబాన్ని పరామర్శిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు

## ప్రైవేట్ పాఠశాల క్లస్టర్ నూతన కార్యవర్గం ఎన్నిక..

**ఇటిక్యాల, మార్చి 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలోని సరస్వతి టెక్నో పాఠశాలలో శుక్రవారం ఎర్రవల్లి, మానవపాడు, ఇటిక్యాల మూడు మండలాల ప్రైవేట్ పాఠశాలల క్లస్టర్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాకం బీచ్‌పల్లి అధ్యక్షతన కొనసాగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు బాబునాయుడు, కార్యదర్శ మోహన్‌పాషా, కోశాధికారి రమేష్ పాల్గొన్నారు. ఎర్రవల్లి సరస్వతి టెక్నాలజీ పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డిని మూడు మండలాల క్లస్టర్ తరపున స్టేట్ లీడర్‌గా ఎన్నుకున్నారు. క్లస్టర్ నూతన కార్యవర్గంలో ప్రెసిడెంట్‌గా చాగాపురం ఆదినారాయణ పాఠశాలకు చెందిన మధుసూదన్‌గౌడ్, వైస్ ప్రెసిడెంట్‌గా ఎర్రవల్లి ఏకశిలా ఇంటర్నేషనల్ పాఠశాలకు చెందిన గౌరు విష్ణువర్ధన్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీగా ఎర్రవల్లి సత్యసాయి విద్యాలయానికి పరశురాముడు, జాయింట్ సెక్రెటరీగా ఎర్రవల్లి భవిత పాఠశాలకు చెందిన ఎ. బలరాం, ట్రెజరర్‌గా బోరవెల్లి అక్షర పాఠశాలకు చెందిన పవన్, ఈసి మెంబర్‌గా ధర్మవరం విశ్వభారతి పాఠశాలకు చెందిన శ్రీనివాస్ యాదవ్‌లను 3 మండలాల ప్రైవేట్ పాఠశాలల నూతన క్లస్టర్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన నాయకులను వారు సన్మానించారు.




మండల పరిధిలోని ఎర్రవల్లిలో ప్రైవేట్ పాఠశాల క్లస్టర్ నూతన కార్యవర్గంలో ఎన్నికైన నాయకులు

# గతంలో అన్ని కుంభకోణాలే..

### అందులో ట్యాంక్ బండ్ ఒకటి!
### మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
### చల్లా వంశీతో కలిసి ట్యాంక్‌బండ్ సందర్శన




ట్యాంక్ బండ్‌పై చల్లా వంశీచంద్‌రెడ్డితో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 29 ప్రభాతవార్త :** ట్యాంక్‌బండ్ కాదు ఇది గుదిబండ అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మినిట్యాంక్ బండ్ దగ్గర సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డితో కలసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో అన్ని కుంభకోణాలే జరిగాయని అందులో మినిట్యాంక్ కూడా ఒకటని, 50 కోట్ల రూపాయలతో ట్యాంక్‌బండ్ నిర్మాణం చేపట్టినా ఏ మాత్రం పనులు పూర్తి కాలేదని, ఇష్టానుసారంగా చెరువును ఇటు ట్యాంక్ కాకుండా అటు బంక్ కాకుండా చేశారని ఆయన ఆరోపించారు. ఎలాంటి ప్లానింగ్ లేకుండా ప్రజాధనాన్ని నీటిపాలు చేశారని ఆయన చెప్పారు. అసంపూర్తిగా ఉనన ట్యాంక్‌బండ్‌కు నిధులు ఎక్కడ నుంచి వస్తాయో కూడా క్లారిటీ లేదన్నారు. గత అనుభవాలు మనకు ఎన్ని నేర్పినా వాటిని గత ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ట్యాంక్‌బండ్ నీటివల్ల కాలనీలు మునిగిపోయాయని, మురికి కాలువ నీరు ఇండ్లలోకి వచ్చిన విషయం ఆయన గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మహబూబ్‌నగర్‌ను తయారు చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు వాకర్స్‌తో కలిసి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు డా.చల్లా వంశీచంద్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెక్కరి మధుసూదన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు పి.వసంత, సి. రాఘవేందర్, ఎన్‌పి వెంకటేష్, సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, ధర్మపూర్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# సీఎం బెదిరించి పార్టీలో చేర్చుకుంటున్నరు

- ◆ తెలంగాణలు కరువు ముంచుకొస్తుంది
- ◆ కర్ణాటకలో కాంగ్రెస్‌పై అసంతృప్తి
- ◆ కేసీఆర్‌లాగే రేవంత్‌రెడ్డి పాలన..
- ◆ తెలంగాణలో బీజేపీ డబుల్ డిజిట్ ఖాయం
- ◆ మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ రెండు స్థానాలు గెలుస్తాం
- ◆ వచ్చే నెలరోజులు ప్రతి ఇంటికీ తిరిగి పథకాలను వివరించాలి
- ◆ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి29, ప్రభాతవార్త:** గతంలో ప్రతి నియోజకవర్గంలో అవినీతి అక్రమాలను బయటకు తెస్తామని చెప్పి ఇప్పుడు భయపెట్టి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సుదర్శన్ కన్వెన్షన్ హాల్‌లో బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో కరెంట్‌తోపాటు తాగునీటికి, సాగునీటికి కష్టాలు ఏర్పడ్డాయని కర్ణాటకలో కాంగ్రెస్ పాలపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, నాయకుల్లోనూ నిరాశ నిస్పృహ మొదలైందన్నారు. కాంగ్రెస్ హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు రుణమాఫీ, ఎకరాకు రూ.15 వేలు నిరుద్యోగ భృతి, రేషన్ కార్డులు, మహిళలకు నెలకు రూ2500 లాంటి ఎన్నో గ్యారంటీలకు అతిగతీలేదన్నారు. గతంలో కేసీఆర్ పాలనలాగా కేసీఆర్ పాలన ఉందన్నారు, అప్పుడు కేసీఆర్ దోచుకుంటే ఇప్పుడు రాహుల్ టీం దోచుకుంటుందన్నారు. ప్రజలు గెలిపించిన పాపానికి ఆర్‌జీ ట్యాక్స్ వసూలు చేస్తుందన్నారు. కాళేశ్వరం అవినీతిని దర్యాప్తు పేరుతో కోల్డ్ స్టోరేజీలో పెట్టేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలోనూ చిత్తశుద్ధి లేదన్నారు. రాష్ట్రానికి కరువు ముంచుకొస్తుందని హైదరాబాద్ సహా అంతా తాగునీటికి కటకట ఏర్పడిందన్నారు. కేసీఆర్ మీద కోపంతో ప్రజలు తప్పనిసరి పరిస్థితిలో కాంగ్రెస్ ఓటేశారన్నారు. దేశంలో 400సీట్లకు పైగా గెలవడం ఖాయని, హైదరాబాద్‌లో అసుదుద్దీన్ ఓవైసి సీటు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. పాలమూరు, నాగర్‌కర్నూల్ సీటు గెలుస్తామని స్పష్టం చేశారు. నాలుఅంశాలు, రంగాల అభివృద్ధే అజెండాగా తీసుకొని ముందుకుసాగుతున్నామన్నారు. వచ్చే నెలరోజులపాటు ప్రతి కార్యకర్త ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలని కోరారు. సమావేశంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ, జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జి పవన్‌కుమార్‌రెడ్డి, బీజేపీ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు నాగూరావు నామాజీ, బంగారు శృతి, పద్మజారెడ్డి, నాయకులు రతంగ్‌పాండ్‌రెడ్డి, ఎగ్గని నర్సింహులు, యువజన మోర్చా జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాహితీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హాజరైన నాయకులు, ముఖ్యకార్యకర్తలు

# మండుతున్న ఎండ



- ◆ ఎల్‌నినో ప్రభావంతో పెరగనున్న ఎండతీవత్ర ◆ దంచికొడుతున్న ఎండలు
- ◆ ఉదయం 9గంటలకే ఎండవేడిమి ◆ మధ్యాహ్నం ఖాళీగా దర్శనమిస్తున్న రహదారులు
- ◆ ఆరంజ్ జోన్‌లోకి మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాలు
- ◆ వడగాల్పులతో ప్రమాదం అంటున్న నిపుణులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 29, ప్రభాతవార్త**

మార్చిలోనే భానుడు తన ప్రతాపాన్ని చూయిస్తున్నాడు.. ఏప్రిల్,మే నెలలో పెరగాల్సిన ఎండ తీవ్రత ఈసారి మార్చి ఆరంభం నుంచే మొదలైంది. ఎల్‌నినో ప్రభావంతో ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఎండలు దంచికొడుతుండడంతో జనాలు బయటకు రావడానికి జంకుతున్నారు. మార్చి, ఏప్రిల్, మే మూడు నెలలపాటు వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ సూచించింది. ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలుపడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఉదయం 9గంటలు దాటిందంటేనే ఎండ వేడిమికి రోడ్లన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి. ఇక మధ్యాహ్నం వేళలో బయటకు వెళ్లాలంటేనే జనాలు భయాందోళన చెందుతున్నారు. ఉమ్మడి మబూబ్‌నగర్ జిల్లాలో రికార్డు స్థాయిలో ఎండల తీవ్రత పెరిగింది. ఈ ఏడాది ఊష్ణోగ్రత మార్చిలోనే గరిష్ఠానికి చేరుకుంటున్నది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి సగటున 3నుంచి4 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతున్నది. వడగాల్పులు వీచే అవకాశం ఉందని ప్రజలు అవరమైతేనే బయటకు రావాలని సంబంధిత శాఖ అధికారులు సూచిస్తున్నారు. వడదెబ్బ తగిలే అవకాశం ఎక్కువగా ఉందని ఇండ్లలోనే ఉండాలని హెచ్చరిస్తున్నది. గత ఏడాది జూలై నుంచి ఎల్‌నినో ప్రభావం కొనసాగుతున్నది. వర్షాలు తక్కువగా కురియడం, సాధారణం కంటే తక్కు వర్షపాతం నమోదు కావడం ఎండ తీవ్రత పెరిగేందుకు కారణాలుగా చెప్పవచ్చు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని ఐదు జిల్లాలో ఇప్పటికే ఎల్లో జోన్‌లో ఉండగా ఆరంజ్ జోన్‌కు చేరువలో ఉన్నాయి. అయితే రానున్న రెండుమూడు రోజుల్లో మరో 2నుంచి 3డిగ్రీల ఊష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతున్నది. చిన్న పిల్లలు, వృద్ధులను అవసరమైతే తప్పాఅనవసరంగా ఉండలకు బయటకు పంపొద్దని అధికారులు, వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఒక వేళ బయటకు వెళ్లిన నీళ్ల బాటిల్ వెంట తీసుకెళ్లాలని, తరుచూ నీళ్ల తాగాలని చెబుతున్నారు. ఇంట్లో ఓఆర్ఎస్ ప్యాకట్లు ఉంచుకోవడం మంచిదని, పండ్ల రసాలు ఇంట్లోనే తయారు చేసుకోవడం ఆరోగ్యానికి మేలు అని సూచించారు.

**జ్యూస్ సెంటర్లకు పెరిగిన గిరాకీ:** శీతల పానీయాలు తాగేందుకు జ్యూస్ సెంటర్లు, చల్లదనం కోసం జనాలు పార్కులను ఆశ్రయిస్తున్నారు. వీటితో పాటు ఐస్ క్రీం పార్లర్లు, చెరుకు రసం, మజ్జిక, నిమ్మరసం దుకాణాలకు గిరాకీ పెరిగింది. పేదోడి ఫ్రిడ్జ్‌కు గిరాకీ పెరిగింది. చల్లనీ నీళ్ల తాగి ఎండల నుంచి కొంతైనా ఉపశమనం పొందుదామని తాగునీటి కుండలను కొనుగోలు చేస్తున్నారు. దీంతోపాటు ఎండల తీవ్రతకు జనాలు సేదతీరేందుకు వివిధ మార్గాలను వెతుక్కుంటున్నారు. వివిధ రకాల పండ్ల జ్యూస్ ధరలను కూడా వ్యాపారులు పెంచారు. రూ.30నుంచి రూ.120 దాకా ఒక్కో గ్లాస్ జ్యూస్ విక్రయిస్తున్నారు. ముఖ్యంగా దాదాపు రాష్ట్రమంతా ఇదే పరిస్థితి నెలకొనే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దారిపొడవునా రహదారుల వెంట నిమ్మరసం బండ్లు, చెరుకురసం బండ్లు వెలిశాయి. దీంతో జనాలు కొంతైనా ఉపశమనం పొందాలని శీతలపానీయాలు సేవిస్తున్నారు.



నిర్మానుష్యంగా మహబూబ్‌నగర్ రహదారులు

## చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు

**జడ్చర్ల, మార్చి 29, ప్రభాతవార్త :** గుడ్ ఫ్రైడే సందర్భంగా మహబూబ్‌నగర్‌తోపాటు జడ్చర్లలోని పలు చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జడ్చర్లలోని బేతనీ ఎంబీ చర్చి, కొండేడులో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఏసు క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను ధ్యానం చేశారు. క్రీస్తు బోధనలు అనుసరించాలని ప్రేమా దయా క్షమాపణ గుణం ఉండాలన్నారు. మానవాళి పాపాల కోసం ఏసుక్రీస్తు సిలువ మరణం పొందారని చెప్పారు.



చర్చీల్లో ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు

# ఎమ్మెల్సీ స్థానం కాంగ్రెస్‌దే..

- గెలిచేది మన్నె జీవన్‌రెడ్డే..
- చర్చనీయాంశంగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 29, ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం సాదిస్తుందని స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో ఉమ్మడి జిల్లాలో చర్చనీయాశమైంది. ఈమేరకు హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ 200ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకుంటామని తెలిపారు. సీఎం ప్రకటనతో కాంగ్రెస్‌శ్రేణులు ధీమాలో ఉన్నారు. ముందస్తుగానే సంబురాలు చేసుకుంటున్నారు. అయితే పోలింగ్ రోజు కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడినడ ఉమ్మడి జిల్లాలో 10పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 1439మంది ఓటర్లకు 1437 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్న సంగతి తెలిసిందే. ఏదిఏమైనా ఫలితాల కోసం ఏప్రిల్ 2వరకు వేచి ఉండాల్సిందే. ఉమ్మడి జిల్లా ఓట్ల లెక్కింపునకు సంబంధించి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాలలో కౌటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా లోక్ సభలో ఎన్నికల్లోనూ నాగర్‌కర్నూల్ నుంచి మల్లురవి, మహబూబ్‌నగర్ నుంచి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి



విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన బుచ్చమ్మ

**గోపాలపేట, మార్చ్29, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఓ మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వనపర్తి జిల్లా గోపాలపేట మండల కేంద్రానికి చెందిన పలుస బుచ్చమ్మ (68) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. మోటర్ సంపు వద్ద బట్టలను శుద్ధి చేస్తుంది. కాగా సంపులో నీరు అయిపోవడంతో మోటార్ వేద్దామని తడిచే తులతో మోటర్ స్విచ్ వేయడానికి వెళ్ళింది. నీరు తడి కావడంతో బుచ్చమ్మ విద్యుత్ షాక్కు గురైంది. బట్టలు ఉతికి తడిగా ఉండ డం మోటర్ పక్కనే నీరు ఉండడం పట్ల బుచ్చమ్మ వెనక్కి పడిపోయింది. చేసేదిభకు తల తగిలి బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మృతిడి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**వనపర్తి, మార్చి29 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలో పీర్లగుట్ట ప్రాంతానికి చెందిన గుండ మోని వరలక్ష్మి శుక్రవారం మరణించడం జరిగింది వార్డుకు చెందిన రాములు యాదవ్, షఫీ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, కౌన్సిలర్ నక్క రాములు, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, సమీర్, ఆరీఫ్, సురేష్, అందరు కలిసి మరణించిన గుండమోని వరలక్ష్మి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.

## మళ్లీ పోయిన నిధులకు కదలిక తెచ్చిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి మార్చి 29 ప్రభాత వార్త:** ముఖ్యమంత్రి చొరవతో మంజురైన 85.50 కోట్ల నిధులు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలో మంజూరైన నిధులు సకాలంలో పనులు చేయకపోవడంతో రద్దయ్యాయి విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి నియోజకవర్గం అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ప్రత్యేకంగా చర్చించి క్యాన్సల్ చేయబడిన నిధులు 85.50 కోట్లను తిరిగి మంజూరు చేయించారు. ఈ నిధులను రోడ్ల అభివృద్ధితో పాటు పాలిటెక్నిక్ భవనం, బాలుర, బాలికల వసతి గృహాల ఏర్పాటుకు ఖర్చు చేయనున్నట్లుఆయన పేర్కొన్నారు నిధుల మంజూరిపై ప్రత్యేక శ్రద్ధ వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న జెడ్పి ఛైర్మన్, మున్సిపల్ ఛైర్మన్




**గద్వాల ప్రతినిధి మార్చి 29 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని 8 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ జయమ్మ కొటేష్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులు జడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం, మైనారిటీ, ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరిగిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పతకాలు అందించే విధంగా కృషి చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు డిటిడిసి నరసింహులు, నాగరాజు, శ్రీనివాసులు, పూడూర్‌కృష్ణ, మాజీ కౌన్సిలర్లు ఎల్లప్ప నాగేంద్రయాదవ్, తుమ్మల నరసింహులు, రంజీత్, భాస్కర్ యాదవ్, జనార్ధన్, అన్వర్, గోపాల్, టీఎన్ఆర్ జగదీష్, ఇలియాస్, ముక్రం, దడవాయి నర్సింహులు, శ్రీనాథ్ రెడ్డి, జైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రైవేట్ పాఠశాల క్లస్టర్ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**ఇటిక్యాల, మార్చి 29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలోని సరస్వతి టెక్నో పాఠశాలలో శుక్రవారం ఎర్రవల్లి, మానవపాడు, ఇటిక్యాల మూడు మండలాల ప్రైవేట్ పాఠశాలల క్లస్టర్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన నాయకులను ఘనంగా సన్మానించారు. మాకం బీచ్‌పల్లి అధ్యక్షతన కొనసాగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు బాబు నాయుడు, కార్యదర్శ మోహన్‌పాషా, కోశాధికారి రమేష్ పాల్గొన్నారు. ఎర్రవల్లి సరస్వతి టెక్నాలజీ పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డిని మూడు మండలాల క్లస్టర్ తరపున స్టేట్ లీడర్‌గా ఎన్నుకున్నారు. క్లస్టర్ నూతన కార్యవర్గంలో ప్రెసిడెంట్‌గా చాగాపురం ఆదినారాయణ పాఠశాలకు చెందిన మధుసూదన్‌గౌడ్, వైస్ ప్రెసిడెంట్‌గా ఎర్రవల్లి ఏకశిలా ఇంటర్నేషనల్ పాఠశాలకు చెందినగౌరు విష్ణువర్ధన్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీగా ఎర్రవల్లి సత్యసాయివిద్యాలయానికి పరశురాముడు, జాయింట్ సెక్రెటరీగా ఎర్రవల్లి భవిత పాఠశాలకు చెందిన ఎ.బలరాం, ట్రెజరర్‌గా బోంవెల్లి అక్షర పాఠశాలకు చెందిన పవన్, ఈసి మెంబర్‌గా ధర్మవరం విశ్వభారతి పాఠశాలకు చెందినశ్రీనివాస్ యాదవ్‌లను3 మండలాల ప్రైవేట్ పాఠశాలల నూతనక్లస్టర్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

## బిసిలంతా ఏకమై అరుణమ్మను గెలిపిద్దాం

### జడ్చర్లలో సామాజిక సమ్మేళన సభ తీర్మాణం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 29 ప్రభాతవార్త:** బిసిలందరిని ఐక్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వ హయాంలో బిసిలకు తీసుకొచ్చిన ప్రతి పథకాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని నాయకులు కోరారు. జడ్చర్లలోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, జాతీయ ఓబిసి అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్, ఓబిసి రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ ఆదేశాల మేరకు సామాజిక సమ్మేళన సభ నిర్వహించారు. బిజెపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, ముఖ్య అతిథులు స్టేట్ ఓబిసి రాష్ట్ర నాయకులు మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇంఛార్జి ఎం. కరణ్, జిల్లా ఉపాధ్యక్షులు శ్యామ్, జిల్లా నాయకులు, జడ్చర్ల ఓబిసి అధ్యక్షులు పోనేమోని రవి హాజరయ్యారు. బిసిలను ఐక్యం చేస్తూ మోడీ ప్రవేశపెట్టిన ప్రతి పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని కోరుతూ బిజెపి పార్లమెంట్ ఎంపి అభ్యర్థి డికె అరుణమ్మను బిసిలు అందరం ఒకతాటిపైకి వచ్చి గెలిపించాల్సిందిగా కోరారు. సమావేశానికి హాజరైన మండల అధ్యక్షులు రమేష్‌జీ, శ్రీను, శివ, టౌన్ ఓబిసి మోర్చా సభ్యులు హరికుమార్, శివశంకర్, కృష్ణశేఖర్, వెంకట్, నవీన్ పాల్గొన్నారు.



శ్రీచైతన్య పాఠశాలకు తాళం వేస్తున్న మున్సిపల్ అధికారులు

## ఆస్తి పన్ను చెల్లించని పాఠశాలకు తాళం వేసిన అధికారులు

**చేర్యాల, మార్చి 29, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలకు మున్సిపల్ అధికారులు శుక్రవారం తాళం వేశారు. పాఠశాల భవనానికి సంబంధించిన పన్ను చెల్లించడంలేదనీ, ఎన్నిసార్లు యజమానులకు నోటీసులు ఇచ్చినా పట్టించుకోకపోవడంతో తాళం వేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పాఠశాలలు, కాలేజీలు, ఫంక్షన్‌హాల్స్, పెట్రోల్‌బంకులు, సినిమా థియేటర్లు, బకాయి ఉన్న వారు వెంటనే పన్ను చెల్లించాలని ఆస్తి పన్నుల వడ్డీపై 90 శాతం రాయితీ ఉందని ఈ అవకాశం ఈనెల 31 వరకు మాత్రమే ఉన్నందున ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, సర్వర్, శ్రీనివాస్, శశి ప్రీతం, గంగాధర్, వెంకటేశ్, శ్రావణ్ తదితరులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని సన్మానించిన మంత్రి



యూత్ కాంగ్రెస్ నాయకుడిని సన్మానిస్తున్న మంత్రి

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 29,ప్రభాతవార్త:** డాక్టరేట్ పొందిన యూత్ కాంగ్రెస్ హత్నూర మండల అధ్యక్షుడు వరిగుంతం కృష్ణ శుక్రవారం రాష్ట్ర ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహను సంగారెడ్డిలోని ఆయన నివాసంలో కలిశారు. తనకు అందిన డాక్టరేట్ సర్టిఫికెట్‌ను మంత్రికి చూపించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ వరిగుంతం కృష్ణను సన్మానించారు. మంత్రిని కలిసినవారిలో టిపిసిసి సోషల్ మిడియా ఇన్‌చార్జి ఎస్.సురేశ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్, అనిల్, శ్రీధర్, శంకర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన జడ్పీటిసి



సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోచేరిన జడ్పీటిసి ఆంజనేయులు

**హత్నూర, మార్చి 29, ప్రభాతవార్త:** మాజీ ఎంపిపి, ప్రస్తుత జడ్పీటిసి పి.ఆంజనేయులు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేశారు. శుక్రవారం హైదరబాద్‌లోని సిఎం క్యాంప్ కార్యాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకొని పార్టీలో చేశారు. హత్నూర మండలం బోర్పట్ల గ్రామానికి చెందిన పి.ఆంజనేయులు రాజకీయ అరంగ్రేటరంతో ఎంపిటిసిగా గెలిపి, హత్నూర ఎంపిపిగా ఎన్నికయ్యారు. అనంతరం జడ్పీటిసి ఎన్నికలలో బిఆర్ఎస్ తరపున పోటీచేసి హత్నూర జడ్పీటిసిగా ఎన్నికయ్యారు.

## సైబర్ నేరాలపై బడంపేటలో అవగాహన



మాట్లాడుతున్న ఎస్ఐ సుభాష్

**హత్నూర మార్చి 29, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సుభాష్ అన్నారు. శుక్రవారం హత్నూర మండలం బడంపేట గ్రామంలో నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పథకం కూలీలు, గ్రామస్థులలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు పంపించే అనుచిత లింక్‌లను క్లిక్ చేయవద్దని, ఉచిత డబ్బుల ఆశ చూపించే ఫోన్‌లకు స్పందించవద్దని, ఓటిపిలు చేప్పవద్దని సూచించారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 నెంబర్‌కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు.

## కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి

### సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ

**సిద్దిపేట రూరల్, మార్చి 29, ప్రభాతవార్త :** కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని..సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. హైదారాబాద్‌లోని గాంధీభవన్‌లో శుక్రవారం సిద్దిపేట నియోజకవర్గంలోని సిద్దిపేట రూరల్ మండలం బస్వాపూర్ మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ మల్లయ్య,తోర్నాల మాజీ సర్పంచ్ దేవయ్య,రాంపూర్ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొండూరు రాజుతో పాటు తాజా మాజీ సర్పంచ్‌లు తదితరులు బిఆర్ఎస్ పార్టీకి రాం రాం చెప్పి పూజల హరికృష్ణ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న తొమ్మిదిన్నర యేండ్లలో గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ధనిక రాష్ట్రంగా పేరున్న తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పాలనలో అప్పులు రాష్ట్రంగా మార్చారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అరు గ్యారెంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతుందన్నారు. పార్లమెంటు ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపుకోసం సైనికుల్లా పని చేద్దామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.




కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్న దృశ్యం

# మహిళా మండలి సమాఖ్య భవనం పూర్తయ్యేది ఎన్నడో?

**నర్సాపూర్, మార్చి 29, ప్రభాతవార్త:** నర్సాపూర్‌మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డు లోగల తురారాం తండాలో మహిళా మండలి సమాఖ్య భవనం అసంపూర్తిగా వదిలివేశారు. ఈ భవన నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందోనని ఆ తండావాసులు ఎదురు చూస్తున్నారు. ఈ భవన నిర్మాణానికి గాను 10 లక్ష లు మంజూరు కాగా భవన నిర్మాణాన్ని చేపట్టారు.కాగా సదరు కాంట్రాక్టర్ నిధులు ఉన్నంత వరకు కొంత పనులుచేపట్టి మిగతా పనలు నిధుల కొరత వల్ల వదిలివేశారు. ఈ మేరకు గత మూడు సంవత్సరాలుగా ఎక్కడ వేసిన గొంగళి అన్న చందంగా తయారైంది.ఈ భవనానికి స్లాబ్ వేసి గాలికి వదిలి వేశారు. కాగా గోడలు,కిటికిలు, తలుపులు, ఏర్పాటుచేసి ప్లాస్టరింగ్ పనులు పూర్తి చేస్తె ఈ భవనం వినియోగంలోకి వస్తుంది.ఇందుకు సంబందించిన చౌకోట్లు, కిటికిలు తదితర సామాగ్రి తండాలోని



తుకారాం తండాలో అసంపూర్తిగా వదిలివేసిన మహిళా మండలి సమాఖ్య భవనం

ప్రభుత్వ పాఠశాలలో ఉంచారు. ఈ మేరకు సంబందిత అధికారులు స్పందించి మహళా మండలి సమాఖ్య భవనం నిర్మాణానికి మరిన్ని నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.



బ్రహ్మోత్సవాలను ప్రారంభిస్తున్న మధుసూదనానంద సరస్వతి స్వామి

## నాచగిరిలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**వర్గల్, మార్చి 29 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో రెండవ యాదాద్రిగా విరాజిల్లుతున్న నాచగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీక్షేత్రం పీఠాధిపతి మధుసూదనానంద సరస్వతిస్వామి జ్యోతి ప్రజ్వలనచేసి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. ఇందులో భాగంగా మొదటి రోజు విశ్వక్సేనారాధన, స్వస్తి పుణ్యాహవచనము, రక్షాబంధనము, చంద్రవాహనోత్సవ సేవ, మృత్యంగ్రహణము, అంకురార్పణము, నీరాజనము, మంత్రపుష్పము, తీర్థప్రసాద వినియోగము కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బందితో పాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సాపూర్ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్మన్



6వ వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ తదితరులు

**నర్సాపూర్, మార్చి 29, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డుతో పాటు తదితర వార్డులో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నహిమొద్దీన్‌తో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా ఈ వార్డులో నెలకొన్న సమస్యలను వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవార్డులో వేసవీ కాలంలో నీటి ఎద్దడిరాకుండా ఉండటానికి మున్సిపల్ అధ్వర్యంలో నూతనంగా మూడు బోర్లను తవ్వించామన్నారు. దీంతో ఈ వార్డులో నీటి సమస్యలు లేకుండా చేశామని ఆయన తెలిపారు. అంతేగాక పారిశుధ్యం వీధిదీపాలు వంటి సమస్యలు తలెత్తకుండా చేస్తామని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద రమేశ్‌గౌడ్, ప్రజలు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డల వివాహాలకు పుస్తెలు మెట్టెలు అందజేత

**కొల్చారం, మార్చి 29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామానికి చెందిన మంగలి దుర్గమ్మ, పోచయ్య దంపతుల కుమార్తె పావని వివాహానికి, రాంపూర్ గ్రామానికి చెందిన తంగెల మాధవి, యాదగిరి దంపతుల కుమార్తె మానసల వివాహానికి రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు రఘువీరారెడ్డి సహకారంతో శుక్రవారం పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, తుక్కాపూర్ బూత్ అధ్యక్షులు ఆయిలు కృష్ణ, రాంపూర్ బూత్ అధ్యక్షులు ఆకుల కృష్ణ, నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

## అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ చట్టవిరుద్ధం

**సైఫాబాద్, మార్చి 29 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతిపక్షాలతో పోరాడే దమ్ములేక ప్రధాని మోదీ అణచివేత రాజకీయాలు చేస్తూ దర్యాప్తు సంస్థల ముసుగులో ప్రతిపక్ష పార్టీలను, మీడియాతో సహ అన్ని సంస్థలను బంధించి నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నాడని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. ప్రజాస్వామ్య ప్రక్రియ జరుగుతున్న దశలో విపక్షాల గొంతును మూయించే ప్రయత్నంలో భాగంగా ప్రజాస్వామ్యబద్దంగా ఎన్నికైన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను చట్టవిరుద్దంగా ఈడీతో అరెస్ట్ చేయించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ కేసులు బనాయించి చట్టవిరుద్దంగా అరెస్ట్ చేసిన అరవింద్ కేజ్రీవాల్‌ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31న ఆమ్ ఆద్మీ పార్టీ 'చలో ఢిల్లీ' కార్యక్రమం నిర్వహిస్తుందని ఆయన వెల్లడించారు. రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాముగౌడ్, మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హేమ జిల్లోజు, నర్సింగ్ యమునగౌడ్, అధికార ప్రతినిధి జువేద్ షరీఫ్, దివ్యాంగ విభాగం కన్వీనర్ దర్శనం రమే్, నేతలు కొడంగల్ శ్రీనివాస్, మౌనికలతో కలిసి దిడ్డి సుధాకర్ ఆప్ చలో ఢిల్లీ వాల్‌పోస్టర్‌ను విడుదలచేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, బిజెపి తన పైశాచిక చర్యలలో భాగంగా భారత ప్రజాస్వామ్యాన్ని అణచివేయడానికి క్రమబద్ధమైన ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.



మాట్లాడుతున్న రఘునందన్‌రావు

## ఆ రెండు పార్టీల డీఎన్ఏ ఒక్కటే : రఘునందన్‌రావు

**చిన్నశంకరంపేట, మార్చి 29,ప్రభాతవార్త:** కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల డీఎన్ఏ ఒక్కటే అని, ఆ రెండూ కుటుంబ పార్టీలే అయినందున వారిని ఓడించాలని మాజీ ఎమ్మెల్యే, బిజెపి మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గోని మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే ఢీల్లిలో మోదీ ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నేరవెర్చకుండానే రాష్ట్ర ప్రజలను ఎ మొఖం పెట్టుకొని ఓట్లడుగుతారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడ్డారు కాబట్టే కవిత తిహర్ జైలుకు వెళ్లిందని, ఇక కారు ఖాళీ అయిందన్నారు. బీఆర్ఎస్ పరిస్థితి మునిగిపోతున్న నావలా తయారయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ఇంటింటికి తిసుకెళ్లాలన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి, పంజా విజయ్, నందారెడ్డి, నరేందర్, ఆకుల రాజు, దశరథం,పోతురాజు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## భగవంతుని కృప అందరిపై ఉండాలి

### -ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

**వెల్దుర్తి, మార్చి 29 ప్రభాతవార్త:** భగవంతుని కృప అందరిపై ఉండాలని, ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ పడుగను కఠోరమైన ఉపవాస దీక్షలో ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దుర్తిలోని మసీదులో స్థానిక కాంగ్రెస్ నాయకులు అవుసుల మల్లేశం ముస్లింలకు ఇఫ్తార్‌విందు ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ పడుగను కఠోరమైన ఉపవాస దీక్షలో ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని అన్నారు. భగవంతుడు అందరిపై కృప చూపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, పోతారెడ్డి, మల్లేశం, హనుమేష, నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు. అనంతరం వీరిని మసీదు కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## సంజీవరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**పాపన్నపేట, మార్చి 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నాయకులు, ఏడుపాయల వనదుర్గా భవాని ఆలయ కమిటీ మాజీ ధర్మకర్త రంగమొళ్ల సంజీవరెడ్డి మృతి పార్టీకి, రెడ్డి సంఘానికి తీరని లోటని రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు గడీల శేషశయనరెడ్డి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన సంజీవరెడ్డి చికిత్స అందుకుంటూ శుక్రవారం కానరాలి లోకాలకు చేరిపోయారని విచారం వ్యక్తం చేశారు. పార్టీ అభ్యున్నతికి, రెడ్డి సంఘానికి సంజీవరెడ్డి అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్త చేసుకున్నారు. సంజీవరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి ప్రకటించారు.

## బిజెపికే యాదవ సంఘం సభ్యుల మద్దతు

**నర్సాపూర్, మార్చి 29, ప్రభాతవార్త:** రాబోయె పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికే తమ మద్దతు ఉంటుందని అచ్చంపేట యాదవ సంఘం సభ్యులు తెలిపారు.శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో బిజెపి నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ అద్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా బిజెపి నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ వద్ద యాదవ సంఘం సభ్యులు తమ మద్దతు బిజెపి పార్టీకే నని వారు ప్రకటించారు. దేశాబివృద్దికి, ర్యాష్టాబివృద్ధి కి పాటు పడుతున్న బిజెపి పార్టీకే తమ మద్దతు ఉంటుందని వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సబ్యులు గొల్లసత్తయ్యయాదవ్, రాములుయాదవ్, అర్జున్‌యాదవ్, నర్సింలు యాదవ్ , బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మల్లేష్‌గౌడ్ సమక్షంలో బిజెపికి మద్దతు తెలుపుతున్న యాదవ నేతలు

# కార్మికులకు రూ.26 వేల వేతన ఒప్పందాన్ని అమలు చేయాలి

**గుమ్మడిదల, మార్చి 29 ప్రభాతవార్త:** పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను పరిగణలోకి తీసుకుంటూ పరిశ్రమల్లో పని చేస్తున్నటువంటి కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేల జీవోను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రాజయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక వాడలో కార్మికుల నివాసాల వద్దకు వెళ్లి సీఐటీయూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కె. రాజయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్నటువంటి నిత్యావసర సరుకుల ధరలను పరిగణిలోకి తీసుకుంటూ కార్మికుల కనీస వేతనం రూ. 26 వేల జీవోను వెంటనే అమలు చేయాలని, పరిశ్రమల్లో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నటువంటి ప్రతి ఒక్కరికీ ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద భీమా లాంటి సౌకర్యాలను వెంటనే అమలు చేయాలన్నారు. ఎందరో కార్మికులు పరిశ్రమలలో ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ పరిశ్రమ




కార్మికులకు సీఐటీయూ కరపత్రాలను అందజేస్తున్న సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజయ్య

యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం లేని పరిశ్రమలపై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొన్ని పరిశ్రమల్లో 12 గంటల పని వేళలను తొలగిస్తూ 8 గంటల పనివేళలు కల్పించాలని, లేనిపక్షంలో అట్టి పరిశ్రమల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యూల్యాండ్ పరిశ్రమ సీఐటీయూ నాయకులు బి. రవి, టి. నర్సింహగౌడ్, హుస్సేన్, గోపాల్‌రెడ్డి తదితర కార్మికులు పాల్గొన్నారు.



చెన్నాయిపల్లిలో ఎండుతున్న వరి పంట

## చెరువు నీటిని పంటలకు వదలాలి

**చిన్నశంకరంపేట, మార్చి 29, ప్రభాతవార్త:** నీళ్ల లేక వరి పంటలు ఎండిపోతున్నాయని మండల పరిధి చెన్నాయిపల్లి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల నల్ల చెరువులోని నీటిని వదిలి పంటలకు అందించాలని అధికారులకు మొర పెట్టుకున్నా ఎవరూ స్పందించడం లేదని గ్రామ రైతులు తెలిపారు. శాలిపేట, చెన్నాయిపల్లి నల్లచెరువు ఉండగా అందులోని నీటిని శాలిపేట గ్రామానికి చెందిన రైతులు అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారి పొలాలకు నీరు తరలించుకుపోతున్నారని చెన్నాయిపల్లి రైతులు ఆరోపిస్తున్నారు. వరి చెతికందే దశలో ఉందని, నీరు లేకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని, తహసీల్దార్, నీటిపారుదల శాఖ అధికారులకు నీళ్ల వదలాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికి ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ ఈ సమస్యను చూసి వరి పంటలకు నీళ్ల వదిలేలా చర్యలు తిసుకోవాలని చెన్నాయిపల్లి రైతులు కోరుతున్నారు.

## కాంగ్రెస్‌తోనే బిసిల అభ్యున్నతి సాధ్యం

### చంద్రం క్రిష్ణాగౌడ్

**కౌడిపల్లి, మార్చి 29, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ ఎంపి స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుముదిరాజ్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆ పార్టీ నేత చంద్రం క్రిష్ణాగౌడు ధీమ వ్యక్తం చేశారు. శుక్రవారం కౌడిపల్లిలో ఆయన మాట్లాడుతూ, ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ నాయకత్వంలో సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నేడు జరిగే లోక్‌సభ ఎన్నికల్లో బిసి, బడుగు, బలహీన వర్గాల అభ్యర్థులకు సీట్లు ఖరారు చేయడం జరిగిందన్నారు. మెదక్ ఎంపి స్థానంకు బిసి ముద్దుబిడ్డ నీలం మధు ముదిరాజ్‌కు సీట్ ఖరారు చేయడం హర్షణీయమని ఆయన తెలిపారు. మెదక్ ఎంపిగా ఎవరూ ఊహించని విధంగా భారీ మెజార్టీతో నీలం మధును గెలిపించుకోవడాని బిసిలు, యువత ఉత్సహంగా ఉన్నారని ఆయన చెప్పారు. గతంలో పాలించిన కేసిఆర్ గడిల పాలనకు ఎంపి ఎన్నికల్లోతో పాతరపెట్టడం ఖాయమని ఆయన జోశ్యం చేప్పారు.

## నీలం మధుని గెలిపించుకుంటాం

**దుబ్బాక, మార్చి 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుని గెలిపించుకుంటామని ఆ పార్టీ నాయకుడు మంతూరి బాబుముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా మంతూరి బాబు మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా బిసి బిడ్డైన నీలం మధు ముదిరాజ్‌ని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. నీలం మధు గెలుపుకై దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తామన్నారు. నీలం మధు గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేదమన్నారు.

## నీలం మధుకు కాంగ్రెస్ నాయకుల సత్కారం



నీలం మధును సత్కరిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

**సిద్దిపేట రూరల్, మార్చి 29, ప్రభాతవార్త:** మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా నీలం మధును ప్రకటించడంతో సిద్దిపేటకు చెందిన అ పార్టీ నాయకులు శుక్రవారం హైదారాబాద్‌లో అయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. మెదక్ పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరం సైనికుల్లా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎఎంసి చైర్మన్, టిపిసిసి చేనేత విభాగం చైర్మన్ గూడూరి శ్రీనివాస్(ఎస్టీడి), మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరకుల్ల శివప్ప, వంగరి నాగరాజు, తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న బహుముఖ ప్రజ్ఞాశాలి లక్ష్మిలాహిరి

**వర్గల్, మార్చి 29 (ప్రభాతవార్త):** ప్రతి విద్యార్థి జీవితంలో విజయం సాధించాలంటే ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని, ఏ విషయాన్ని అయినా సానుకూలంగా ఆలోచించాలని బహుముఖ ప్రజ్ఞాశాలి లక్ష్మి లాహిరి అన్నారు. బాగ్‌లెస్‌డే కార్యక్రమంలో భాగంగా వర్గల్ మండలంలోని జవహర్ నవోదయ విద్యాలయలో ప్రిన్సిపాల్ డి.రాజేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థిని, విద్యార్థులకు డ్యాన్స్, గిటార్ ప్రాక్టీస్‌తో పాటు మధ్యాహ్నం 3 గంటల నుండి 4.30 గంటల వరకు మోటివేషన్ స్పీచ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హైద్రాబాద్ నుంచి విచ్చేసిన లక్ష్మీ లాహిరి మాట్లాడుతూ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని విజయం సాధించిన కొంత మంది గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు సానుకూల ఆలోచనలతో విద్యనభ్యసిస్తే జీవితంలో ఏ లక్ష్యాన్ని అయినా సులభంగా సాధించవచ్చని తెలిపారు.నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి మోటివేషన్ స్పీచ్ ఇచ్చిన లక్ష్మీలాహిరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధికి కృషిచేసేవారికే మద్దతు

### -గిరిజన సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సూర్యం చౌహాన్

**శివ్వంపేట, మార్చి29 ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ స్థానం నుండి ఏ పార్టీ అభ్యర్థి అయినా గిరిజన సంక్షేమం కోసం కృషిచేసేవారినే గెలిపించుకుందామని నర్సాపూర్ నియోజకవర్గ గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు సూర్యంచౌహాన్ శుక్రవారం శివ్వంపేటలో మాట్లాడుతూ పిలుపునిచ్చారు.నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గిరజనులకు సంబంధించి 42 వేల పైచిలుకు ఓట్ల ఉన్నాయని, అందరం కలిసి ఏకమై ఒకే నిర్ణయంపై ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతంలో ఇంకా గిరిజనులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, ఈ విషయం అన్ని రాజకీయ పార్టీలకు తెలిసిందే అన్నారు. త్వరలో అన్ని మండలాలకు చెందిన గిరిజన బంజారాలు అందరూ నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ఎంపీ అభ్యర్థి గిరిజనులను గౌరవిస్తారో వారికేఓట్లువేసి గెలిపించుకుందామని సూర్యంచౌహాన్ స్పష్టం చేశారు. రాజకీయాలు ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఏ పదవిలో కూడా గిరిజనులకు సముచిత స్థానం లభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్న విషయాలను గిరిజనులు గమనించి ఏకతాటిపై ఉండి తమ సంక్షేమానికి పాటుపడేవారికే మద్ధతు పలుకుదామని సూర్యం చౌహాన్ విజ్ఞప్తి చేశారు.